

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 30-03-2025 | సంపుటి - 22 | సంచిక - 336 | రూ : 4 | పేజీలు: 8


## కౌలు రైతులకూ పంట రుణం

- సన్న, చిన్నకారు రైతులకిచ్చినట్లే వ్యవసాయ కార్మికులకు కూడా..
- వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకున్న బాధితులకు రూ.లక్ష
- ప్రాధాన్య రంగాలకు రుణాలపై ఆర్‌బీఐ తాజా మార్గదర్శకాలు
- కర్షకులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు పెద్దపీట

2లో




## తెదేపాతో స్వర్ణయుగం



- తెలుగుదేశానికి ముందు.. ఆ తర్వాత' అని చరిత్ర రాస్తారు
- ఎన్ని ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు
- మనమంతా పార్టీ వారసులమే..
- పెత్తందార్లం కాదు
- పసుపు సైన్యానికి పాదాభివందనం
- పార్టీ 43వ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు

2లో

## హిమాచల్‌ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం

- 520 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టులకు ఎంవోయూ
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమక్షంలో సంతకాలు

2లో



## భారత్‌తో వాణిజ్య చర్చలు ఆశావహం

- మోదీ చాలా తెలివైన నేత: ట్రంప్



న్యూయార్క్, వాషింగ్టన్: భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు ఆశావహంగా జరుగుతున్నాయని, అవి సత్ఫలితాలనివ్వబోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మోదీ అత్యంత తెలివైన నేత (వెరీ స్మార్ట్ మ్యాన్) అని, తనకు గొప్ప స్నేహితుడని కొనియాడారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'ప్రపంచంలోనే అత్యధిక సుంకాలున్న దేశాల్లో భారత్ ఒకటి. ఇది దారుణం.. అత్యంత క్రూరం. వారు చాలా

తరువాయి 2లో




## జమిలి ఎన్నికలతోనే దేశ పురోగతి

- అభివృద్ధికి ఆటంకాల్లేకుండా పని చేసుకోవచ్చు
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

అమరావతి: దేశమంతటా ఒకేసారి లోక్‌సభ, శాసనసభలకు ఎన్నికలు జరిగితే.. నిర్వహణ వ్యయం, మానవ వనరుల వినియోగం గణనీయంగా తగ్గడంతో పాటు ప్రభుత్వాల పనికి అంతరాయం ఉండదని మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. దేశ పురోగతికి జమిలి ఎన్నికలే సరైనవని అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల వరకూ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాలన, అభివృద్ధిపై దృష్టి పెట్టొచ్చని చెప్పారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' పేరుతో విజయవాడలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలి విధానం ప్రధాని మోదీ కొత్తగా తీసుకొచ్చింది కాదని, స్వాతంత్ర్యం వచ్చాక 1952, 57, 62, 67లో నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు కూడా జరిగాయని గుర్తుచేశారు. 'జమిలి ఎన్నికలతో కేంద్రంలో ఉండే పార్టీకి

తరువాయి 2లో

## ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన రోడ్ల నిర్మాణం



హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన(లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌తో పాటు హెచ్ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. ''వివిధ ప్రాంతాల మధ్య అనుసంధాన రోడ్లను పెంచాలి. వాహనదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారులను నిర్మించాలి. విశాల ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనుసంధాన రోడ్ల ఏర్పాట్లు ఉండాలి. ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణలోనూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి. రహదారుల నిర్మాణం ప్రయాణికుల ఇబ్బందులు తొలగించడంతో పాటు వారికి దూరాభారం తగ్గించే విధంగా ఉండాలి. ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధికంగా వ్యయమైనా వెనకాడవద్దు'' అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 49 రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పలు సూచనలను చేశారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ

తరువాయి 2లో

## మయన్మార్‌లో మృత్యుఘోష

* భూకంప విపత్తులో 1,600 మందికి పైగా మృతి
* శిథిలాలను తొలగించే కొద్దీ బయల్పడుతున్న మృతదేహాలు
* 3,400 మందికి పైగా క్షతగాత్రులు
* భారత్ నుంచి విమానాలు, నౌకల్లో సహాయ సామగ్రి తరలింపు
* 118 మంది సిబ్బందితో తాత్కాలిక ఆసుపత్రి కూడా..

2లో






## నెత్తురోడిన విప్లవ కారిడార్

* ఛత్తీస్‌గఢ్‌లో రెండు ఘటనల్లో 18 మంది మావోయిస్టుల మృతి
* మృతుల్లో ఎస్‌జడ్‌సీఎం సభ్యుడు జగదీశ్, 11 మంది మహి

చర్ల : బస్తర్ రీజియన్ వరుస ఎదురు కాల్పులతో నెత్తురోడుతోంది. శనివారం రెండు వేర్వేరు ఘటనల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ఎస్‌జడ్‌సీ (సౌత్ జోనల్ కమిటీ) సభ్యుడు, దర్భా డివిజన్ ఇన్‌ఛార్జి జగదీశ్ అలియాస్ బుధ్రా ఉన్నాడు. అతనిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. 2013లో కేంద్ర మాజీ మంత్రి విద్యాచరణ్ శుక్లా, సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మతో పాటు

తరువాయి 2లో

## అన్‌ఫిట్.. బెనిఫిట్..

- మెడికల్ బోర్డు దందాకు అడ్డుకట్టపడేనా..!
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న దళారులు
- దళారులను నమ్మి మోసపోతున్న కార్మికులు
- నామమాత్రంగా విజిలెన్స్ దాడులు

2లో



# తెదేపాతో స్వర్ణయుగం

అమరావతి: చరిత్ర రాస్తే 'తెదేపా ఆవిర్భావానికి ముందు.. ఆ తర్వాత' అని రాయాలని, 'తెలుగుదేశం నాటి స్వర్ణయుగం' అని చెప్పే రోజులు వస్తాయని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. మనందరం పార్టీకి వారసులమే కానీ.. పెత్తందారులం కాదని, తానూ టీం లీడర్‌ను మాత్రమేనని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు చూశాక తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ప్రపంచంలో ఒక్క తెదేపాకే సాధ్యమైందని కొనియాడారు. ఎన్ని ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదని, వారి త్యాగాల్ని గుర్తుపెట్టుకుంటానని హామీ ఇచ్చారు. తెదేపానే ప్రాణంగా భావించే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత వరకూ తెదేపా ఉంటుందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేతలు, కార్యకర్తల సమక్షంలో అధినేత చంద్రబాబు తెదేపా జెండాను ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేకు కోశారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాల తెదేపా ప్రస్థానం, ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ నాయకత్వంపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. 'తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి, ఆడపడుచులకు అండగా నిలిచి, రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచి, సామాజిక న్యాయం చేస్తున్న ఏకైక జెండా.. మన పసుపు జెండా. తెదేపా ఏర్పాటుకు ముందున్న ప్రభుత్వాలు కేవలం పాలనకే పరిమితం కాగా ఎన్టీఆర్ సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. విద్యావంతుల్ని రాజకీయాల్లోకి తెచ్చారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

*** కార్యకర్తల తర్వాతే నాయకులు**

తెదేపాకు కార్యకర్తే ఫస్ట్ అని.. వారి తర్వాతే నాయకులని చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాయకులు వస్తుంటారు.. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. మీరు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి లేదు. హుషారు తగ్గితేనే విపక్షాలకు కొమ్ములొస్తాయి' అని వ్యాఖ్యానించారు. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 'గత వైకాపా పాలకులు విషసంస్కృతి తెచ్చారు. 201924 మధ్య మీరు పడ్డ బాధలు చూశా. పల్నాడులో తెదేపా కార్యకర్తను నడిరోడ్డు మీద చంపినప్పుడు ఎంతో బాధపడ్డా. ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా. తెదేపాను వదిలేస్తే నీ ప్రాణం ఉంటుందని చంద్రయ్య మెడపై కత్తిపెట్టారు. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు తెదేపా జెండా విడవనని ఆయన తుది శ్వాస వదిలారు. అప్పట్లో మీరు చూపిన ధైర్యసాహసాలు, చేసిన త్యాగాలు మర్చిపోలేదు. నేను బయటకొస్తే కి.మీ. మేర పరిగెత్తిన కార్యకర్తలున్నారు' అని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రాజకీయ కక్షలకు తెదేపా దూరమని.. ఎవరైనా తప్పు చేసి తప్పించుకోవాలనుకుంటే మాత్రం తాట తీస్తానని హెచ్చరించారు.

*** అన్యాయం జరిగిందనే మాట రానివ్వం**

'తెదేపాను లేకుండా చేస్తామన్నవారు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో పార్టీలు వచ్చాయి. కనుమరుగయ్యాయి. కానీ మనం నిలబడ్డాం. భిన్నంగా పనిచేయడమే అందుకు కారణం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రాజ్యాధికారం ఇచ్చాం. బీసీలకు గుర్తింపు తెచ్చాం. భవిష్యత్తులో ఏ కులమూ మాకు అన్యాయం జరిగిందనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని గుర్తుచేశారు.

# హిమాచల్‌ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం

హైదరాబాద్: విద్యుత్ వనరుల విస్తరణ, హరిత ఇంధన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థతో చేసుకున్న పరస్పర అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) గొప్ప ముందడుగు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న కరెంట్ డిమాండ్ తీర్చడానికి, పర్యావరణ పరిరక్షణకు 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం హిమాచల్‌ప్రదేశ్ రాజధాని శిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కు, భట్టి సమక్షంలో ఇరు రాష్ట్రాల ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, రాకేశ్ కన్వర్‌లు ఒప్పందంపై సంతకాలు చేసి ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. భట్టి మాట్లాడుతూ... "తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉంది. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని సెలీ ప్రాంతంలో 400 మెగావాట్లు, మేయర్ వద్ద 120 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించనున్నాం. థర్మల్ విద్యుదుత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతుండగా జలవిద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతోంది. హిమాచల్‌ప్రదేశ్ హిమాలయ పరీవాహక నదులతో ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు జలవిద్యుత్ ఉత్పత్తికి అనువుగా ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) నామినేషన్ విధానంలో చేపడుతుంది" అని వివరించారు.

*** రూ.26 కోట్లు చెల్లించిన జెన్‌కో**

తాజా ఒప్పందం ప్రకారం హిమాచల్ ప్రదేశ్‌లో చీనాబ్ నదిపై రూ.6,200 కోట్ల వ్యయంతో నిర్మించే రెండు జల విద్యుత్కేంద్రాల కోసం తెలంగాణ జెన్‌కో రూ.26 కోట్లను ప్రీమియం సొమ్ము కింద ఆ రాష్ట్రానికి చెల్లించింది. విద్యుత్కేంద్రాల నిర్మాణం పూర్తయిన తరవాత తొలి 12 ఏళ్ల పాటు మొత్తం విద్యుత్‌లో 12 శాతం, తదుపరి 18 ఏళ్ల పాటు 18 శాతం, అనంతరం 10 ఏళ్ల పాటు 30 శాతం విద్యుత్‌ను ఆ రాష్ట్రానికే తెలంగాణ ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. 40 ఏళ్ల తరవాత ప్రాజెక్టులను పూర్తిగా ఆ రాష్ట్రానికే వదిలేయాల్సి ఉంటుంది. మొత్తం వ్యయం రూ.6,200 కోట్లలో 1.5 శాతం సొమ్మును స్థానిక ప్రాంత అభివృద్ధి నిధికి తెలంగాణ జెన్‌కో అదనంగా చెల్లించాలి. విద్యుదుత్పత్తిలో ఒక శాతాన్ని స్థానిక ప్రాంత అభివృద్ధి కమిటీకి సరఫరా చేయాలి. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో నిర్వాసితులయ్యే కుటుంబాలకు రాబోయే పదేళ్ల పాటు 100 యూనిట్ల కరెంటుకు సమానమైన సొమ్మును నెలనెలా చెల్లించాలి.

# జమిలి ఎన్నికలతోనే దేశ పురోగతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనమని, ప్రాంతీయ పార్టీలకు నష్టమన్న వాదనలో పసలేదు. గతంలో ఏకకాలంలో ఎన్నికలు జరిగినప్పుడు కేంద్రంలో ఒకేపార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నా, ప్రాంతీయ పార్టీలు గెలిచాయి. ప్రజలు విచక్షణతో ఓటేస్తారు. జమిలితో సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటుందన్నది అవాస్తవం. తరచూ ఎన్నికలొస్తే ఓటర్లకు విసుగొస్తుంది. ఐదేళ్లకోసారి పెడితే ఉత్సాహంగా ఓటేస్తారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాల'ని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఈసీ, భారత న్యాయ కమిషన్, నీతి ఆయోగ్ కూడా జమిలి ఎన్నికలే సరైనవని ప్రతిపాదించాయని గుర్తుచేశారు. 'సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అంచనాల ప్రకారం 2019 సార్వత్రిక ఎన్నికల ఖర్చు రూ.5560 వేల కోట్లు. 2024లో రూ.1.35 లక్షల కోట్లకు పెరిగింది. లెక్కల్లోకి రాని ప్రచారఖర్చు దానికి అదనం. జమిలితో నల్లధనం వినియోగం, అవినీతిని కూడా అరికట్టవచ్చ'ని వివరించారు. అమెరికా, బ్రెజిల్, స్వీడన్, బెల్జియం, దక్షిణాఫ్రికా, జర్మనీ, జపాన్, ఇండోనేసియా సహా పలు దేశాలు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

**అన్నివర్గాల మద్దతు**

1984లోనే జమిలి ఎన్నికలు నిర్వహిస్తామంటూ భాజపా ప్రకటించిందని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. 2023లో ఏర్పాటుచేసిన జమిలి కమిటీకి 50% రాజకీయ పార్టీలు, 100% సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు, 75% హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు, 100% మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్లు, 87% మంది రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అసోచాం, సీఐఐ, ఎఫ్ఐసీసీఐ సహా అనేకమంది మద్దతిచ్చారని వెల్లడించారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి, వనరులతో సంబంధం లేకుండా అప్పులు చేస్తే, తర్వాతి ప్రభుత్వాల పరిస్థితి ఏంటన్నది ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్య, వైద్యానికి తప్ప వేటికీ ఉచితాలు అవసరమే లేదని స్పష్టంచేశారు. సభాధ్యక్షుడు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ బి.శివశంకరరావు మాట్లాడుతూ దేశంలో పది సార్లు ఎన్నికలు నిర్వహించడానికి, ఒకేసారి పెట్టడానికి మధ్య తేడా రూ.50 వేల కోట్ల వరకూ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పార్థసారథి, కామినేని శ్రీనివాస్, సుజనాచౌదరి, భాజపా నేతలు వేటుకూరి సూర్యనారాయణరాజు, భాస్కరరావు, రాధిక, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీశర్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్‌ఫిట్.. బెనిఫిట్..





**ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:** నల్లని గనులంటే ఒకప్పుడు మృత్యుకుహరాలు.. కాని ఇప్పుడు నల్ల బంగారు గనులు. పిలిచి ఉద్యోగం ఇస్తామంటే వద్దన్న పరిస్థితుల నుంచి నేడు ఎలాగైనా బొగ్గుగనుల సంస్థల్లో ఉద్యోగం సాధించాలని పలువురు యువత లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. అయితే గనుల్లో ఉద్యోగాలు సాధించాలంటే ఒకటి జాబ్ నోటిఫికేషన్ ద్వారా సాధించడం లేదా గనుల్లో ఇప్పటికే పనిచేస్తున్న వారి నుండి వారసత్వంగా ఉద్యోగం పొందడం. నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు సాధించేవారిమాట అటుంచితే...వారసత్వ ఉద్యోగాల కోసం ప్రాకులాడేవారి సంఖ్య ఎక్కువైంది. ముఖ్యంగా సింగరేణి సంస్థ అందిస్తున్న మెడికల్ అన్‌ఫిట్ పథకం ద్వారా బెనిఫిట్ పొందేందుకు అడ్డదారులు తొక్కుతున్నవారు ఎక్కువయ్యారు. దీంతో మెడికల్ బోర్డు దందా పుట్టుకొచ్చింది. దళారులు కొందరు కార్మికుల అవసరాలను ఆసరా చేసుకుని తాము మెడికల్ అన్‌ఫిట్ చేయించి వారసులకు ఉద్యోగం వచ్చేలా చేస్తామంటూ కొత్త దందాకు తెరతీశారు.

**: పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న దళారులు**

మెడికల్ అన్‌ఫిట్ కోసం దళారులను ఆశ్రయించవద్దని సింగరేణి ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా కొందరు దళారులు మాత్రం తమ దందాకు ఫుల్‌స్టాప్ పెట్టడంలేదు. కార్మికులకు వలవేసి తమకు సింగరేణి సంస్థతోపాటు ప్రభుత్వ పెద్దలతో పరిచయాలు ఉన్నాయని, మేము తలుచుకుంటే మీ పని అయిపోతుందంటూ నమ్మశక్యంకాని మాటలు చెప్తూ కార్మికులను తమవైపు తిప్పుకుంటున్నారు. మెడికల్ అన్‌ఫిట్ చేయించాలంటే వారికి ఇంత ఇవ్వాలి... అంత ఇవ్వాలి అంటూ లక్షల్లో కార్మికుల నుంచి దండుకుంటున్నారు. కాగా ఇలా పుట్టుకొస్తున్న దళారులపై కన్నేసిన పోలీస్ శాఖ ఇప్పటికే అనేకమార్లు పలువురిని అదుపులోకి తీసుకుని జైలుకు తరలించారు. అయినప్పటికీ ఈ దందాకు మాత్రం అడ్డుకట్ట పడకపోగా ఇంకా దళారులు పుట్టుకొస్తూనే ఉన్నారు.

**– నామమాత్రంగా విజిలెన్స్ దాడులు**

గత కొన్ని రోజులుగా మెడికల్ బోర్డు నిర్వహణపై సింగరేణి సంస్థ సిఎండీ బలరాం ప్రత్యేక దృష్టి సారించారు. మెడికల్ బోర్డు పేరుతో ఉద్యోగులను మోసం చేసే దళారుల వివరాలు తెలిపిన వారికి నజరానా అందజేస్తామని ప్రకటించారు. సంస్థ ఎండి ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు దాడులను ముమ్మరం చేశారు. గత కొన్ని రోజులుగా సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు దందా నిర్వహిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుంటూ కాల్ డేటా తో పాటు బ్యాంకు ఖాతాలను తనిఖీ చేస్తున్నారు. కాగా ఇదంతా నామమాత్రమేనని, ఇప్పటికే పలు సందర్భాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న పలువురు అధికారులు, సిబ్బందిపై నామమాత్రపు చర్యలు తీసుకుని మసిపూసి మారేడుకాయ చేశారనే ఆరోపణలు లేకపోలేదు.

*** దళారులను నమ్మి మోసపోతున్న కార్మికులు**

తమ పిల్లల భవిష్యత్తు కోసం అడ్డదారులు తొక్కుతున్న కొందరు కార్మికులు దళారులను నమ్మి మోసపోతున్న పరిస్థితులు ఉన్నాయి. తమకు ఎలాంటి అనారోగ్యం లేకపోయినప్పటికీ తమ వారసులకు ఎలాగైనా కారుణ్య నియామకం ద్వారా సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పించాలనే దురుద్దేశ్యంతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఎలాగైనా మెడికల్ బోర్డు ద్వారా తమను అన్‌ఫిట్ చేయించి తమ వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వారికి లక్షల్లో కాసులు ముట్టచెప్తున్నారు. కాని దళారులు డబ్బులు దండుకుని కాలయాపన చేయడంతో సదరు కార్మికుల పదవీవిరమణ దగ్గరపడుతుండటం, లేదా దళారులు పోలీసులకు పట్టుబడటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. కొందరు కార్మికులు ధైర్యం చేసి ఫిర్యాదులు చేస్తే మరి కొందరు తమకెక్కడ ఇబ్బందులు ఎదురవుతాయోనని అలాగే మిన్నకుండిపోతున్నారు.

*** విజిలెన్స్ దాడులు కొలిక్కి చేర్చేనా..**

మెడికల్ బోర్డు దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారనే కారణంతో శుక్రవారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి సీఎంఓ తో పాటు ఇద్దరు డ్రైవర్ల ఫోన్లను స్వాధీనం చేసుకొని వారి వాంగ్మూలాన్ని రికార్డ్ చేసినట్టుగా విశ్వసనీయ సమాచారం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సమాచారంతో ఒక్కసారిగా సింగరేణి వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మరో రెండు రోజులలో సీఎంఓ పదవి విరమణ చేయవలసి ఉండగా ఈ సంఘటన దళారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. కాగా ప్రస్తుతం పట్టుబడిన వారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలిమరి.

# భారత్‌తో వాణిజ్య చర్చలు ఆశావహం

(మొదటిపేజీ తరువాయి)

తెలివైనవారు. మోదీ చాలా తెలివైన నేత. నాకు గొప్ప స్నేహితుడు. మేం కలిసినప్పుడు బాగా మాట్లాడుకున్నాం. అలాగే వాణిజ్య చర్చలు బాగా జరుగుతున్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య సమతుల వాణిజ్య బంధానికి ఉన్న అడ్డంకులను తొలగించుకునేందుకు అమెరికా విదేశాంగశాఖ ఉప మంత్రి క్రిస్టోఫర్ లాండాతో భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రం మిస్రీ శుక్రవారం చర్చలు జరిపారు. వాణిజ్యం, రక్షణ, టెక్నాలజీ, వలసలపై వారి మధ్య చర్చలు జరిగాయి. మరోవైపు అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ వాణిజ్య ఒప్పందం కోసం భారత్‌లో పర్యటిస్తున్నారు.

# ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన రోడ్ల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలిక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ పాల్గొన్నారు.

# నెత్తురోడిన విప్లవ కారిడార్

(మొదటిపేజీ తరువాయి)

30 మంది కాంగ్రెస్ నాయకులు మావోయిస్టుల కాల్పుల్లో చనిపోయిన విషయం తెలిసిందే. ఆ దాడికి జగదీశ్ ప్రధాన కుట్రదారుడిగా దస్త్రాల్లో నమోదైంది.

**నిఘా వర్గాల సమాచారంతో దూకుడు**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాదంతెవాడ సరిహద్దు కేరళపాల్ పోలీసుస్టేషన్ పరిధిలోని గోగుండ ప్రాంతంలోని ఊపంపల్లి అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే నిఘావర్గాల సమాచారంతో డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), సీఆర్పీఎఫ్ 159 బెటాలియన్ సంయుక్త బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. శనివారం ఉదయం 8 గంటల సమయంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. అనంతరం ఆ ప్రాంతంలో 17 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్‌చవాన్ వివరించారు. ఈ ఘటనలో దర్భా డివిజన్ ఇన్‌ఛార్జి జగదీశ్ హతమయ్యాడన్నారు. సుక్మా జిల్లా పిట్టేడబ్బా పోలీసుస్టేషన్ పరిధిలోని పొర్గుడెంకు చెందిన జగదీశ్‌పై రూ.25 లక్షల రివార్డు ఉందని, 12 కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. 2023లో సుక్మా జిల్లాలోని అరన్‌పుర్‌లో డీఆర్‌జీ జవాన్లపై జరిగిన దాడిలోనూ జగదీశ్ ప్రధాన సూత్రధారని పేర్కొన్నారు. మృతుల్లో 11 మంది మహిళలు ఉన్నారని.. మొత్తం ఏడుగురిని గుర్తించామని, మిగిలిన వారిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు డీఆర్‌జీ, ఒక సీఆర్పీఎఫ్ జవాన్‌కు గాయాలు కాగా వారిని హెలికాప్టర్‌లో రాయ్‌పుర్ తరలించారు. వారి పరిస్థితి సాధారణంగా ఉందని ఎస్పీ వివరించారు. సుక్మా ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలు 17 మంది మావోయిస్టులను మట్టుబెట్టడం మరో విజయంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎక్స్‌లో పేర్కొన్నారు. బీజాపుర్ జిల్లాలో నర్సపుర్‌టేక్మెట్ల గ్రామాల మధ్య శనివారం జరిగిన మరో ఎదురుకాల్పుల ఘటనలో ఓ మావోయిస్టు మృతి చెందాడు.

# మయన్మార్‌లో మృత్యుఘోష

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకాక్: వరుస భూప్రకంపనలతో చివురుటాకులా వణికిపోతోన్న మయన్మార్‌లో ప్రజాజీవనం ఛిన్నాభిన్నమైపోయింది. కుప్పకూలిన భవనాల శిథిలాలను తొలగిస్తున్న కొలదీ మృతుల సంఖ్య పెరిగిపోతోంది. శనివారం సాయంత్రం వరకు 1,644 మంది మృతులను గుర్తించినట్లు అక్కడి సైనిక ప్రభుత్వం ప్రకటించింది. మరో 139 మంది ఆచూకీ లభించడం లేదు. 3,408 మంది గాయపడ్డారని తెలిపింది. వివిధ దేశాల నుంచి సహాయక సిబ్బంది, సామగ్రి విమానాలు, నౌకల్లో మయన్మార్‌కు చేరుకుంటోంది. భూకంప తీవ్రత అధికంగా ఉన్న మయన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరం మాండలేతో పాటు రాజధాని నేపిడాలో శనివారం సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ నగరాల్లోని విమానాశ్రయాలు దెబ్బతినడం వల్ల వివిధ దేశాల నుంచి నిత్యావసరాలు, సహాయక సిబ్బందితో వస్తోన్న విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. నేపిడాలోని అంతర్జాతీయ విమానాశ్రయ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ కూడా భూకంపం ధాటికి కూలిపోయింది. ఈ నగరంలో రహదారులు, విద్యుత్, ఫోన్, ఇంటర్నెట్ సేవల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. మాండలేలో అధిక సంఖ్యలో నివాస భవనాలు కూలిపోవడంతో ప్రాణ నష్టం అధికంగా ఉంది. శిథిలాల తొలగింపుతో పాటే మృతుల సంఖ్యా పెరుగుతోంది. ఆసుపత్రుల్లో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడంతో క్షతగాత్రులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మయన్మార్‌లో శనివారం ఉదయం 11.53 గం.ల సమయంలో 4.3 తీవ్రతతో, మధ్యాహ్నం 2.30 గంటలకు 3.8 తీవ్రతతో, 20 నిమిషాల వ్యవధిలో 4.7 తీవ్రతతో వరుసగా ప్రకంపనలు వచ్చినట్లు భూకంపన వైజ్ఞానిక కేంద్రాలు వెల్లడించాయి.

# కౌలు రైతులకూ పంట రుణం

హైదరాబాద్: కొత్త ఆర్థిక సంవత్సరం(2025..26) ఆరంభం (ఏప్రిల్ 1) నుంచి ప్రాధాన్య రంగాల రుణాల (పీఎస్ఎల్) మంజూరుకు అనుసరించాల్సిన నిబంధనలపై అన్ని బ్యాంకులకు రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. పీఎస్ఎల్ కింద ఎవరెవరికి రుణాలివ్వాలో సూచించింది. వడ్డీ వ్యాపారుల వద్ద ఎవరైనా ఒక వ్యక్తి అధిక వడ్డీలకు అప్పు తీసుకుంటే ఆదుకునేందుకు రూ.లక్ష రుణం ఇవ్వాలని నిర్దేశించింది. 2020 సెప్టెంబరు 20న జారీ చేసిన పీఎస్ఎల్ మార్గదర్శకాల స్థానంలో తాజాగా జారీ చేస్తున్న వాటినే పాటించాలని స్పష్టం చేసింది.

**మార్గదర్శకాల్లో ముఖ్యమైనవి..**

13 రకాలవారిని బలహీనవర్గాలుగా గుర్తించి పీఎస్ఎల్ రుణాలివ్వాలి. వీరిలో సన్న, చిన్నకారు రైతులు, వృత్తి కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, స్వయం సహాయక సంఘాలు, ఒంటరి మహిళలు, వడ్డీ వ్యాపారులిచ్చిన అప్పుల వలలో చిక్కుకున్నవారు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, మైనారిటీలు తదితరులు ఉన్నారు. గ్రామీణ కుటీర పరిశ్రమలకు రూ.2 లక్షలలోపు ఇవ్వాలి.

* ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన బ్యాంకు ఖాతా ఉన్నవారికి ఓవర్‌డ్రాఫ్ట్ పేరుతో రుణసదుపాయం కల్పించాలి.
* పాఠశాలల ఏర్పాటు, తాగునీటి పథకాలు, పారిశుద్ధ్య నిర్మాణాలకు గరిష్ఠంగా రూ.8కోట్ల వరకు రుణం ఇవ్వాలి.
* వీధి దీపాల ఏర్పాటు, మారుమూల గ్రామాల్లో సౌరవిద్యుత్ ప్లాంటు పెట్టేవారికి రూ.35 కోట్ల వరకు, ఒక వ్యక్తి తన ఇంటిపై సౌరవిద్యుత్ పెట్టుకుంటే రూ.10 లక్షలు, ఇంటి మరమ్మతులకు గరిష్ఠంగా రూ.15 లక్షల వరకు రుణం ఇవ్వాలి.
* విద్యారుణం కింద రూ.25 లక్షల వరకు ఇవ్వాలి.
* ఎలాంటి భూమి లేని వ్యక్తి అయినా వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనులు చేస్తుంటే రూ.2.50 లక్షల రుణం. సన్న, చిన్నకారు రైతులకు పంట రుణాలను పీఎస్ఎల్ కేటగిరీలో ఇవ్వాలి.

# నారాయణ పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

* ఈ పండుగలు సర్వమత సమ్మేళనానికి ప్రతీకలు

: ఏ.జి.ఎం రాంకీ







ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ నెహ్రూనగర్ నారాయణ పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకల కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ నరసింహరావు, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి, పాఠశాల సిబ్బంది ఉగాది పచ్చడి చేయగా, విద్యార్థులకు షడ్రుచుల పచ్చడి, సరబత్ ద్రావకాన్ని పంచిపెట్టారు. విద్యార్థులతో రంజాన్ మాస పవిత్ర ప్రార్థనలు చేసి, అనంతరం ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఏ.జీ.ఎం యోగ రాంకీ మాట్లాడుతూ ఉగాది తీపి, చేదుల కలయిక అని, ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను, మంచి, చెడులను సమానంగా స్వీకరించాలని గుర్తు చేస్తాయని, ఉప్పు మన జీవితంలో ఆనందం, రుచికి సంకేతం అని, పులుపు తెలివిగా వ్యవహరించాల్సిన పరిస్థితులను తెలియజేస్తుందని, వేప పువ్వు బాధను దిగమింగాలని లేదా భరించాలని సూచిస్తుందని, బెల్లం ఈ తియ్యని పదార్థం సంతోషానికి ప్రతీకగా భావించాలని,కారం సహనం కోల్పోవడాన్ని సూచిస్తుందని, వగరు పచ్చి మామిడి ముక్కల్లో తగిలే ఈ రుచి కొత్త సవాళ్లను ఎదుర్కోవడం గురించి తెలియజేస్తుందని కరతాళధ్వనులమధ్య సోదాహరణంగా వివరించారు..అలాగే రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్ష చేస్తారని, ఈ దీక్షలతో మనుషులయొక్క బలహీనతలను, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మతగురువులు చెబుతారని, ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుందని, ఈ ఉపవాస దీక్షలు సహరితో ప్రారంభమై ఇఫ్తార్ తో ముగుస్తుందని, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు అందించడంలో తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పూరేటి నరసింహరావు మాట్లాడుతూ ఉగాది హిందువులకు ముఖ్యమైన పండుగ అని, హిందూ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర దినోత్సవం అని, అలాగే ముస్లింలు జరుపుకునే పండుగలలో అతి పవిత్రమైన పండుగ రంజాన్ అని, ఈ నెలలో ముస్లింలు ప్రతి రోజు కఠిన ఉపవాసం పాటిస్తూ క్రమశిక్షణతో భగవంతుణ్ణి ప్రార్థిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్.ఐ క్రాంతి, ఈచాంప్స్ కోఆర్డినేటర్ వినోద, ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ, ఈటెక్నో ఏ.డి రామకృష్ణ, ఈ చాంప్స్ వీపీ రుచిత శ్రీ, ఈ కిడ్స్ వీపీ పద్మ, 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, ఏ.వో వీర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి వరం

* బీఆర్ఎస్ పార్టీ నాయకులు



కుత్బుల్లాపూర్,( ప్రజాస్ఫూర్తి ) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి వరమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు రూ.47 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని అన్నారు. ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహయ నిధి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సంఘం అభ్యున్నతికి ఎల్లప్పుడు సహకరిస్తా

* బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : సంఘం అభ్యున్నతికి ఎల్లప్పుడు సహకరిస్తానని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో "దళిత సంఘాల ఐక్యవేదిక 307" నూతన కార్యవర్గం సభ్యులు ముఖ్య సలహాదారులు కిషన్ రావు, గట్టు అశోక్, మజ్జల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ దళిత సంఘాల ఐక్యవేదిక నూతన కార్యవర్గం సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. నా గెలుపులో కీలక పాత్ర పోషించి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులందరికీ నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మంగ రాంచందర్, ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య, కోశాధికారి జి.జే.రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎం.సాయిబాబా, గౌరవాధ్యక్షులు సిహెచ్.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలి

* సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్
* పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్



యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని పట్టణంలోని పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోడీ చంద్రశేఖర్ లు పట్టణంలోని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇండ్ల స్థలాలు వితంతు బీడీ కార్మిక పెన్షన్ వికలాంగ ఒంటరి మహిళ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ఇల్లు నిర్మించడం కోసం ఇంటి స్థలం లేని పేదలకు పట్టణంలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. పేదల సమస్యలు పరిష్కరించాలని జరిగిన పాదయాత్ర ఆలేరు పట్టణ వ్యాప్తంగా ప్రజలతో మాట్లాడి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి పేదలు దరఖాస్తులు తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నివసించారు అదేవిధంగా పట్టణంలో మౌలిక వసతుల కల్పన కోసం సృష్టి పెట్టాలని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు ములుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి పెద్దవాగు వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి జాతీయ రహదారి వరకు రోడ్డు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న పెద్దమ్మ వాడ కుమ్మరి బస్తీలను రక్షించడం కోసం పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని ఆలేరు పట్టణ ప్రజల తాగు సాగునీరు తీర్చడం కోసం తక్షణం ఆలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని ఆలేరు పెదబాబు బ్రిడ్జిని వెల్ప్ చేయాలని ఆలేరులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ గా వెంటనే ప్రకటించాలని ఈదుల వాగు రత్నాల వాగులపై నిర్మాణం చేయాలని అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని ఆలేరు పట్టణంలో రైల్వే గేట్ వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఇలా పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా సిపిఎం నాయకులు ఈ విషయాలను స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు అన్నిటిని స్వీకరించి వాటిని మళ్లీ వెరిఫికేషన్ పంపిస్తామని నిజంగా అర్హులకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రేషన్ కార్డు రాకపోతే వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్ ,చెక్క పరశురాములు, దార్ల సిద్ధులు, కటకం సుదర్శన్ ,మోరిగాడి లక్ష్మణ్ ,మరిగాడి అశోక్ ,బర్ల సిద్ధులు ,ఘనగాని రాజు, గొడుగు దాసు, యాసారపు ప్రసాద్, మొరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, అయిలి అంజమ్మ ,ఎండి ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా

: ఎమ్మెల్యే కూనంనేని



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్త గూడెం: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని, ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10 ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టులకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్, యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టు లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విర మింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత, ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాళ్లమని సమాజం, ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించే వారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, టి.వి నాగాచారి, కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

* బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ "హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీ" వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో కూడా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచామన్నారు. సంక్షేమ సంఘం సభ్యులంతా ఒక తాటిపై ఉన్నప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు టివి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి హెచ్. మల్లికార్జున్, కోశాధికారి ఏ. అప్పలరాజు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోమారం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



రాజపేట, ప్రజాస్ఫూర్తి : మండలంలోని సోమారం గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద సిసి రోడ్డు పనులను శనివారం ప్రారంభించిన. గ్రామ శాఖ నాయకులు, పంచాయితీ కార్య దర్శి. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో. గ్రామంలోని.తార్ రోడ్డు నుండి పోచమ్మ గుడి వరకు 5 లక్షల రూపాయల నిధులతోపనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బొమ్మకంటి జంపయ్య, శీలం చంద్ర రెడ్డి, నారెడ్డి కమలాకర్ రెడ్డి, చిమ్మి సత్యనారాయణ, గ్రామస్తులు గొలుసుల యాకూబ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో సివిల్ రైట్స్ డే

రాజాపేట, ప్రజాస్ఫూర్తి : రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే సందర్భంగా కుల రహిత వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల్ ఎం. ఆర్. ఐ. పల్లెపాటి నరసింహులు, రాజాపేట పోలీస్ బృందం ఏఎస్ఐ ప్రకాష్, గ్రామ పెద్దలు యువకులు చల్లూరు పోచయ్య, కలకుంట్ల ఉప్పలయ్య, కలకుంట్ల పోచయ్య, దొంకెన భాస్కర్, కలకుంట్ల సంపత్, కలకుంట్ల రామచంద్రం, కలకుంట్ల కరుణాకర్, కలకుంట బాలస్వామి, శాగ రాజీవ్, జంగ ప్రశాంత్, కలకుంట్ల సతీష్, కలకుంట్ల చింటూ తదితరులు పాల్గొన్నారు. రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం అనే విధానాలు అమలవుతుంటే తప్పకుండా చెప్పాలని చట్టపరమైన చర్యలు ఉంటాయని ఏఎస్ఐ ప్రకాష్ తెలిపారు.

# కార్పొరేషన్‌తో కనీవినీ ఎరుగని అభివృద్ధి



*** ప్రభుత్వ విద్యాసంస్థలకు భారీగా నిధుల కేటాయింపు**

*** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్‌లలో కనివినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుందని, ఆయా ప్రాంతాల్లో రోడ్డు, డ్రెయినేజీ లేని గల్లీ అంటూ ఉండదని కొత్తగూడెం శాసన సభ్యులు, సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల పాల్వంచ మనుగడకు ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సైతం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. పాల్వంచ అభివృద్ధి కోసం అమృత పథకం కింద రూ.50 కోట్లు కేటాయించినట్లు వివరించారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నామని, సింగరేణి ని మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దడమే కాకుండా సింగరేణి మహిళా కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ, బీబీఏ కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్ ఆధుణీకరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మాణం నిమిత్తం రూ.3.9 కోట్లు మంజూరయ్యాయని, కొత్తగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.4 కోట్లు, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.4 కోట్లు చొప్పున కేటాయించినట్లు వివరించారు. సుజాతనగర్ మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైందన్నారు. అదేవిధంగా రూ.100 కోట్లతో ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటుకానుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ డయాలసిస్ సెంటర్‌లో అదనపు బెడ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పాల్వంచ ప్రభుత్వాస్పత్రికి నూతన భవనం మంజూరు చేసినట్లు వివరించారు. అదేవిధంగా ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యాలను ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీరు అందించే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. కొత్తగూడెంలో నియోజకవర్గంలో జూ పార్క్ కోసం కృషి చేస్తున్నామని, అదేవిధంగా ఎయిర్‌పోర్టు కూడా తప్పకుండా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రింగురోడ్డు డీపీఆర్ నిమిత్తం రూ.500 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, రూ.158 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సేతుబంధు ఫ్లైఓవర్ నిర్మిస్తామన్నారు. అదేవిధంగా ఇతర అభివృద్ధిపనుల గురించి ఎమ్మెల్యే వివరించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

*** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం**

నియోజకవర్గ పరిధిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ తప్పకుండా ఇళ్లస్థలాలు ఇచ్చితీరుతామని ఎమ్మెల్యే కూనంనేని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, నేను అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తానని, ముఖ్యమంత్రి, సంబందిత మంత్రులతో మాట్లాడి త్వరలోనే ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు.

## ప్లాటినం'తో ఉగాదిని ప్రత్యేకంగా జరుపుకోండి

హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : 'ఉగాది'కి తెలుగు లోగిళ్లలో ఎంతో ప్రత్యేకత ఉంది. వసంత ఋతువును ఆహ్వానిస్తూ.. కొత్త ఆరంభాలకు సంకేతంగా ఈ పండగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు సంప్రదాయాన్ని పాటిస్తూ ఆనందాన్ని పంచుకుంటూ, కొత్త అధ్యాయాన్ని స్వాగతించేందుకు కలుసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని, అరుదైన, విలువైన 'ప్లాటినం'తో మరింత విశిష్టంగా మార్చుకోవచ్చు. శాశ్వతమైన కాంతిని కలిగి ఉన్న ఈ ప్లాటినం ఉగాది నాడు కొత్త అవకాశాలు, ఆకాంక్షలకు వేదికగా నిలవనుంది. మీ కోసం ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందాలనుకున్నా, మీ ప్రియమైన వారికి అర్థవంతమైన బహుమతిని అందించాలనుకున్నా, ప్లాటినం ఆభరణాలు వైపు చూడవచ్చు. మెన్ ఆఫ్ ప్లాటినం, ప్లాటినం ఎవారా, ప్లాటినం లవ్ బ్యాండ్స్ కలవు. ఇవి పురుషులు, స్త్రీలు, యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలు. ఏది ఎంచుకున్నా ప్లాటినం మృదువైన మహత్యం ఉగాది వేడుకలకు మరింత అందాన్ని తెస్తుంది. 95 శాతం స్వచ్ఛత కలిగిన ప్లాటినం అత్యంత విలువైన లోహాలలో ఒకటిగా పేరు పొందింది. నక్షత్రాలలో పుట్టిన ఈ అరుదైన లోహం దినసరి వాడకంలోనూ తన ప్రకాశాన్ని, రూపాన్ని కోల్పోదు. మెన్ ఆఫ్ ప్లాటినంలోని ఆకర్షణీయమైన గొలుసులు, ప్లాటినం ఎవారాలోని ఉంగరాలు, చెవి గొలుసులు, కంకణాలు, ప్లాటినం లవ్ బ్యాండ్స్ లోని శాశ్వతమైన ప్రేమ ప్రతీకలు మనస్సుకు ఎంతో హాయిని ఇస్తాయి. ప్రతీ ఆభరణం ఒక కళాఖండంగా ఉంటుంది. ఈ ఉగాది నాడు అందమైన ప్లాటినం ఆభరణాలు ధరించండి. ఇవి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆభరణాల దుకాణాలలో లభ్యమవుతున్నాయనీ పేర్కొంది.

## నియో గీతాంజలి స్కూల్ లో ఘనంగా ఉగాది సంబురాలు



కుత్బుల్లాపూర్ , (ప్రజాస్ఫూర్తి ) : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్ లో ఉగాది పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి, ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు..
## పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**: బస్వాపురం రిజర్వాయర్ ద్వారా సాగు త్రాగునీరు అందించాలి**

**- ఎండి జహంగీర్**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పోరుబాట కార్యక్రమాల్లో భాగంగా ఆర్డీవో కార్యాలయం ముందు శనివారం మహాధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శేఖర్ రెడ్డికి పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళకు రూ.2500లు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. చౌటుప్పల్ మండలంలో ని లవని పట్టాలు పట్టా భూములు ధరణి నిషేధం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారన్నారు. రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలని, మందోళ్ళగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్లు 458, 327, 289 లలోని ఈ నిరుపేద రైతులకు భూ సమస్య పరిష్కరించి పాస్బుక్కులు ఇవ్వాలని కోరారు. చౌటుప్పల్ లో ఉన్న వంద పడకల హాస్పిటల్ ని పూర్తి చేయాలన్నారు. మండలానికి సాగు, త్రాగు నీరు పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాలను అందించాలని, పిలాయిపల్లి కాలువ నుంచి పిల్ల కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలి ఎండిన పంటలకు నష్టపరిహారము ఇవ్వాలన్నారు. చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి రైతులను ప్రజలను ఆదుకోవాలని, తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మధిర తండాలలో నూతన రేషన్ షాపులను ప్రారంభించాలని, స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను వాయు కాలుష్యాన్ని అరికట్టి, స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో లేవట్ 10శాతం భూములు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి గ్రామకంఠం ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా కాపాడాలి పై సమస్యలన్నీయు సిపిఎం పోరు యాత్ర ద్వారా గుర్తించిన స్థానిక సమస్యలు మహాధర్నా ద్వారా సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగీరు కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, పొట్ట శ్రీను, పల్లె మధు కృష్ణ, బోదాసు వెంకటేష్, ఆదిమూలం నందీశ్వర్, మీసాల శీను, కొంతం సుశీల, రొడ్డ సోని, చెరుకు లక్ష్మమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చీరిక అలివేలు, శాఖ కార్యదర్శులు రత్నం శ్రీకాంత్, గండని మహేష్, జక్కిడి రమణారెడ్డి, కంచర్ల రాజు, నేరేడు మహేష్, రాజు షావుకారి, కంచర్ల రాజు, బాలగోని బాలరాజు, గంగిడి శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన శేఖర్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పల్లె శివకుమార్, జంగిలి కృష్ణ, ఎలుకరాజు యాదగిరి, యాట బాలరాజు, యాట అశోక్, లక్ష్మారెడ్డి, చప్పిడి భూపాల్ రెడ్డి, జంగిలి మహేష్, జంగిలి సాయి, నీల రవికుమార్, మంద బుచ్చిరెడ్డి, మానే కుమార్, కొండె అంజయ్య, డివైఎఫ్ఐ సుజిత్, ఎస్ఎఫ్ఐ శ్రీను, రాపోలు పద్మ, ఎలకరాజు సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ కు చెందిన జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ ఎర్రోళ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనికి టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల కృతజ్ఞతలు..




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: అసెంబ్లీలో ప్రత్యేకంగా జర్నలిస్టుల కోసం మాట్లాడుతూ జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని జర్నలిస్టుల తరపున తమ వాదాన్ని వినిపించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు టీయూడబ్ల్యూజే ఐజేయు , జర్నలిస్టుల పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఘనంగా శాలువాలతో సత్కరించిన టియుడబ్ల్యూజే ఐజేయు , సీనియర్ జర్నలిస్టులు

## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

*** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలం ను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## నేటి యువత చైతన్యవంతులైకవితల్లోని కమ్మదనాన్ని భావితరాలకు వివరించాలి

*** ప్రముఖ కవి సామ్రాట్ డాక్టర్. ఆలపాటి**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : నేటి యువతరం చైతన్యవంతులై కవితల్లోని కమ్మదనాన్ని తెలుసుకొని భావితరాలకు వివరించాలని ప్రముఖ కవి సామ్రాట్ డాక్టర్. ఆలపాటి అన్నారు.ఉగాది పర్వదినం పురస్కరించుకొని చైతన్య కళానికేతన్ సాహితీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు,చైతన్య విద్యానికేతన్ పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి,ప్రధాన కార్యదర్శి వాకిటి రామ్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూంనగర్ లో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు ప్రముఖ సుప్రసిద్ధ కవులు గంటా మనోహర్ రెడ్డి,కేఎల్. కామేశ్వరరావు,మోటూరి నారాయణ రావు,కూర్మాచలం శంకరస్వామి లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి కాంచని చోట కవి ప్రకాశిస్తాడని అంతటి గొప్ప ఆలోచనా శక్తితో కవితలు రచించి మెప్పించడం కవులకే సాధ్యమని వ్యాఖ్యానించారు.కవుల గళం నుండి జాలువారే ప్రతి అక్షరం ఎంతో విలువైందన్నారు. రాష్ట్రంలో చాలామంది పేద కవులు ఆర్థిక ఉపాధి,సరైన ఆదరణ లేక దయనీయ పరిస్థితిలో వున్నారని అటువంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించి ఆదుకోవాలని కోరారు.పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా కవితల ప్రాచుర్యం ప్రమాదపుటంచుల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చైతన్య కళానికేతన్ సాహితీ సంస్థ అధ్యక్ష,కార్యదర్శులు శివరాత్రి యాదగిరి వాకిటి రామిరెడ్డిలు మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలుగా కళా రంగం,విద్యారంగం మక్కువతో ఆయా రంగాల్లో నైపుణ్యం పెంచుకొని కవులకు, కళాకారులకు తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నామన్నారు. అనంతరం 50 మంది కవులు వారి వారి కవితా పాటవాలను వివరించి మంత్రముగ్ధులను చేశారు.ఈ సందర్భంగా చైతన్య కళానికేతన్ సాహితి సంస్థ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను,కవులను శాలువాలతో సన్మానించి మేమేంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు మేడ రాజేశ్వరి,చల్లా సురోజిని,వేముల జ్యోతి,గౌతమి,డాక్టర్ వంగరి విష్ణు,డాక్టర్ సృజనాకర్,శ్రీహరి దేగేకార్,కాంతారెడ్డి,వేముల సత్యనారాయణ,అమృత్ రెడ్డి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమలు.. నీటిమీద రాతలేనా

* చిన్న కొండూరు, ఎల్లంబావి గ్రామాలలో బిజెపి సమావేశాలు
* దూడల బిక్షం గౌడ్

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు నీటి మీద రాతలు రాసిన విధంగా ఉందని బిజెపి మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ దూడల భిక్షంగా ఎద్దేవా చేశారు. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు, ఎల్లంబావి గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులై, లబ్ధి పొందని ప్రజలతో శనివారం సమావేశం నిర్వహించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీల్లో భాగంగా 6గ్యారంటీలు, హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ, 15నెలలు గడుస్తున్నా హామీలను అర్హులకు అమలు చేయడంలో నత్తనడకన పనిచేస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు రూ.2వేల నుంచి 4వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చలేదని చూపించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణికి రూ.2500లు ఇస్తామన్న హామీ జాడ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉండి పథకాలు నోచుకోని ప్రజలు చాలామంది ఉన్నారని, వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఈ దరఖాస్తులను తహసిల్దార్, జిల్లా కలెక్టర్ లకు అందజేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలన్నీ నెరవేర్చే వరకు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో



ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కంది లక్ష్మారెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, కట్టకృష్ణ, కడారి ఐలయ్య, బోయ సంజీవ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, నార సృజన్ కుమార్, కొండూరు వికాస్, గాదె రాజు, కాయితీ ముత్యాలు, దేవరకొండ కనకచారి, చింతపల్లి వినయ్, బాతరాజు సైదులు, యారుకల స్వామి, చీమకండ్ల మధు, బక్క యాదయ్య, ప్రసాదం రవి, శివ కేశవ్, సైదాచారి, బాలాచారి, గజ్జెల సాయి, నత్తి కృష్ణ, దోర్నాల సాయిరాం, బాలాచారి, గౌరవ్, దోర్నాల ప్రశాంత్, పొట్టబత్తిని బాలరత్నం, కొంగరి వేణు, నామని నరేష్, కొయ్యడ స్వామి, కుమార్, పన్నాల యుగంధర్ రెడ్డి, కంది దాన్ రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, సుర్కంటి సంజీవరెడ్డి, జెల్ల శోభన్, పిల్లలమర్రి శ్రీనివాస్, కంకల గణేష్, కంది మల్లారెడ్డి, గుర్రం లింగారెడ్డి, గుర్రం భాస్కర్ రెడ్డి, కంది సంతోష్ రెడ్డి, కంకల రామలింగం, కంకల మహేష్, తాటి శివ, కంకల భాస్కర్, వెంకటరెడ్డి, కొయ్యడ వేణు గౌడ్, ఏలే మురళి తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ బో పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రెయిన్ బో పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం రెడ్డి సంక్షేమ సంఘం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ, పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల చిన్నారులు చేపట్టిన పలు కార్యక్రమాలను తిలకించిన వారు విద్యార్థుల కు ప్రశంసా పాత్రలను అందిస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను పాఠశాల నిర్వాహకులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం చాలా పవిత్రమైంది

* ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ లో ముస్లిం సోదరులకు , ఆడపడుచులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. డివిజన్ లో ఉన్న ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండు గౌడ్, పోశెట్టిగౌడ్, మజర్ ఫారూఖ్, ఖలీమ్, బషీర్, నికత్ ఫాతిమా, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

* కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజలందరికీ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి



కావాలన్నారు. జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, పులుపు, చేదు, వగరులాగా జీవితం సమ్మిళితమైందన్నారు. కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని, దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



## చోరీకి గురైన 70వేలకుపైగా మొబైల్ ఫోన్ల రికవరీ

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా చోరీకి గురైన 70,058 ఫోన్లను తెలంగాణ పోలీసు శాఖ రికవరీ చేసింది. వీటిలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోనే 27,608 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిధిలో 10,861, సైబరాబాద్ పరిధిలో 9,259, రాచకొండ పరిధిలో 7,488 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ఉపయోగించడంలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో ఉంది.



## ఘనంగా పంచశీల పాఠశాలలో ఉగాది , రంజాన్ వేడుకలు

కూకట్ పల్లి , (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో గల పంచశీల పాఠశాలలో శనివారం ఉగాది, రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యతలను, విశిష్టతలను విద్యార్థులకు తెలియజేశారు. రంజాన్ పండుగ ముస్లింలకు పవిత్రమైందన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి సంఘాల నిరసన.. హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత



హైదరాబాద్: గచ్చిబౌలిలోని హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. యూనివర్సిటీ భూముల అక్రమ వేలంపాటను నిలిపి వేయాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. నిరసన తెలిపేందుకు ర్యాలీగా వచ్చిన విద్యార్థులను గచ్చిబౌలి పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. 'పోలీస్ గో బ్యాక్' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థులకు పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. వారు వర్సిటీలోని ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు.

# వైష్ణవి టెక్నో స్కూల్ లో ఘనంగా ఉగాది, రంజాన్ పర్వదిన వేడుకలు

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్పురి కాలనీలో వైష్ణవి టెక్నో స్కూల్ లో ఉగాది , రంజాన్ పర్వదిన వేడు కలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా మతస్థుల సాంప్ర దాయ దుస్తులు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం వైష్ణవి విద్యా సంస్థల చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలన్నారు. ముస్లీం సోదరుల పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. పండుగల యొక్క విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచి పెట్టారు. అనంతరం ముస్లీంలకు నిత్యవసర సరుకులను అందజేశారు. అంతకు ముందు విద్యార్థులు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.














# ఆధ్యాత్మిక తరంగం రమజాన్

**పవిత్ర రమజాన్ ప్రారంభవేళ..పగలంతా ఉపవాసాలు.. సాయంత్రం ఇఫ్తార్ విందులతో వీధులన్నీ కళకళలాడుతున్నాయి. పిల్లలూ పెద్దల హడావిడితో వాతావరణమంతా అప్పుడే సందడిగా మారింది. మండువేసవిలోనూ నిండు వసంతం కుండపోతలా వర్షించడం మొదలైంది. మానవుల పాపాలను కడిగి, పునీతం చేసే పవిత్ర రమజాన్ నెల. మనిషిలోని దుర్లక్షణాలను హరింపచేసి, ప్రేమ, దయ, జాలి, కరుణ, సానుభూతి వంటి సానుకూల భావనలను పెంపొందింపచేసే పవిత్ర రమజాన్ మానవాళికి సరైన జీవన సూత్రాలను ప్రబోధించే మార్గదర్శి.**





రమజాన్ ఒక అలౌకిక భావన. తేజోమయ ఆధ్యాత్మిక తరంగం. సత్కార్యాల సమాహారం. వరాల వసంతం. మండువేసవిలో నిండు వసంతం. మానవుల మానసిక, ఆధ్యాత్మిక వికాసానికీ, జీవన సాఫల్యానికి అవసరమైన సమస్తమూ దీనితో ముడివడి ఉన్నాయి. రమజాన్‌లో పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించింది. సమస్త మానవాళికీ ఇది ఆదర్శ ప్రబోధిని. కారుణ్య సంజీవిని. మార్గప్రదాయిని. రమజాన్ లో ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయి. ఇవి మానవుల్లో దైవభక్తినీ, దైవభీతిని ప్రోదిచేస్తాయి. స్వర్గానికి బాటలు వేస్తాయి. వెయ్యి నెలలకన్నా విలువైన రాత్రి 'షబేఖద్ర్' కూడా రమజాన్ లోనే ఉంది.

ఈ ఒక్కరాత్రి ఆరాధన వెయ్యినెలల ఆరాధనకన్నా మేలైనది. రమజాన్‌లో సత్కార్యాల ఆచరణ ఎక్కువగా కనబడుతుంది. దుష్కార్యాలు ఆగిపోతాయి. సమాజంలో చక్కని అహ్లాదకరమైన మార్పు కనిపిస్తుంది. ఐదుపూటల నమాజుతోపాటు, అదనంగా తరావీహ్ నమాజులు ఆచరించబడతాయి. సాధారణ దానధర్మాలతో పాటు, 'ఫిత్రా'అనే ప్రత్యేక దానాలు కూడా రమజాన్ లోనే చెల్లిస్తారు. దీనివల్ల సమాజంలోని పేదసాదలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. చాలామంది 'జకాత్' కూడా రమజాన్ లోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదల అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది.

అంతేకాదు, రమజాన్ నెలతో అనుసంధానమై ఉన్న విషయాలు అనేకం ఉన్నాయి. ప్రధాన ఆరాధన, ప్రత్యేక ఆరాధన మాత్రం'రోజా' (ఉపవాసవ్రతం)యే. దేవుడు ఈ నెలను బహుళ ప్రయోజనకారిగా తీర్చిదిద్దాడు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందే ప్రయత్నం చెయ్యాలి. నిజానికి ఉపవాస వ్రతమన్నది కేవలం ముహమ్మద్ ప్రవక్త వారి అనుచరులకు మాత్రమే, అంటే ముస్లింలకు మాత్రమే పరిమితమైన ఆరాధన కాదు. ఇది సార్వకాలికమైన, సార్వజనీనమైన ఆరాధన. దీనికి చాలా ఘనమైన, ప్రాచీన సామాజిక నేపథ్యం ఉంది.



ఇది అనాదిగా అన్ని కాలాల్లో, అన్ని సమాజాల్లో చెలామణిలో ఉన్నట్లు దైవగ్రంథం పవిత్ర ఖురాన్ చెబుతోంది. 'విశ్వాసులారా..! పూర్వ ప్రవక్తల అనుయాయులకు ఏవిధంగా ఉపవాసాలు విధించబడ్డాయో, అదేవిధంగా ఇప్పుడు మీరు కూడా విధిగా ఉపవాసాలు పాటించాలని నిర్ణయించాము. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది.' (2 - 183 ) అంటే, ఉపవాసవ్రతం కేవలం ఈనాటి ముస్లిం సముదాయానికి మాత్రమే ప్రత్యేకమైనది, పరిమితమైనది కాదని, పూర్వకాలం నుండీ ఆచరణలో ఉన్న సనాతన ధర్మాచారమని మనకు అర్థమవుతోంది.

ఈరోజు కూడా ప్రపంచంలోని అన్నిదేశాల్లో అన్ని జాతులు, అన్ని మతాల వారిలో ఏదో ఒక రూపంలో ఈ సంప్రదాయం కొనసాగుతూ ఉంది. మానవ సమాజంలో మంచి, మానవీయత, భయభక్తుల వాతావరణాన్ని జనింపజేయడం, విస్తరింపజేయడమే ఈ ఉపవాసాల ఆచరణలోని అసలు ఉద్దేశ్యం. పవిత్ర ఖురాన్ మార్గదర్శకంలో, ప్రవక్తవారి ఉపదేశానుసారం మనం మన జీవితాలను సమీక్షించుకుంటే, సంస్కరణ ఎక్కడ అవసరమో గుర్తించే వీలు కలుగుతుంది. తద్వారా ఆచరణకు మార్గం సుగమం అవుతుంది. ఇలాంటి స్వీయసమీక్ష కు, సింహావలోకనానికి రమజాన్ కంటే మంచి తరుణం మరొకటి ఉండబోదు. అల్లాహ్ అందరికీ రమజాన్ శుభాలను సొంతం చేసుకునే సద్బుద్ధిని ప్రసాదించమని వినమ్రంగా వేడుకుందాం.



సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల్లో

## భారత్ ఒకటి : కేంద్రమంత్రి సింధియా



**న్యూఢిల్లీ:** సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. భారత్ కన్నా ముందు చైనా, ఫిన్లాండ్, స్వీడన్, దక్షిణా కొరియా మాత్రమే ఈ టెక్నాలజీ ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెలికాం కంపెనీలు విలీనవుతున్నాయన్నారు. భారత్‌లో నాలుగు కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ కస్టమర్స్ ఉండగా.. నేడు ఈ సంఖ్య 1.2 మిలియన్లకుపైగా పెరిగిందన్నారు. అప్పుడు 25కోట్ల మంది ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయ్యారని.. ప్రస్తుతం 97కోట్ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నట్లు తెలిపారు. 2014లో ఆరు కోట్ల మందికి బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ ఉందని.. ఆ సంఖ్య నేడు 94 కోట్లకు చేరుకుందని.. ఇది అమెరికా మొత్తం జనాభా కంటే ఎక్కువ అని తెలిపారు.

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేస్తోందని.. వీటిని 5జీగా మారుస్తామని మంత్రి చెప్పారు. ఈ పని జూన్ నాటికి పూర్తవుతుందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద జరుగుతోందన్నారు. ప్రభుత్వం డైరెక్ట్-టు-డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా చెప్పారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు. ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకోవడమే కాకుండా.. ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపించాయన్నారు. ఉపగ్రహ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రెండు కంపెనీలకు లైసెన్స్‌లు ఇచ్చామని సింధియా చెప్పారు. ఇందులో ఒకటి రిలయన్స్, మరొకటి భారతీ ఎయిర్‌టెల్‌కు జారీ చేసినట్లు వివరించారు.

## ఆస్తిలోనూ అతివల హవా..

టాప్-10 రిచెస్ట్ మహిళల్లో భారతీయ మహిళ ఈమే..!



**న్యూఢిల్లీ:** హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్ రోష్ని నాడార్ ప్రపంచంలోని టాప్ 10 ధనవంతులైన మహిళల్లో స్థానం సంపాదించిన మొదటి భారతీయ మహిళగా నిలిచి అరుదైన ఘనతను సాధించారు. ఆమె నికర ఆస్తి విలువ రూ. 3.5 లక్షల కోట్లు (40 బిలియన్ల యూఎస్ డాలర్లు). హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025లో ఆమె ప్రపంచంలోని అత్యంత సంపన్న మహిళల్లో ఐదో స్థానంలో నిలిచింది.

రోష్ని తండ్రి శివ్ నాడార్ ఆమెకు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో 47 శాతం వాటా ఇచ్చిన తర్వాత ఆమె భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన బిలియనీర్లలో ఒకరిగా మారింది. 2025 నాటికి భారతదేశంలో మూడవ అత్యంత ధనవంతురాలిగా ఉంది. రోష్ని నాడార్ 48 బిలియన్ల డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ అయిన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉంది. ఆమె కార్పొరేషన్‌కు సంబంధించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) బోర్డు కమిటీకి కూడా నాయకత్వం వహిస్తుంది. రోష్ని నాడార్ నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పొందింది. ఆమె కెల్లాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి ఎంబీఏ పట్టా పొందింది. అయితే ఆమె దాతృత్వంలో కూడా తన మంచి మనస్సును చాటుకుంది. ఆమె కృషిని మెచ్చుకుంటూ 2023లో షాఫ్నర్ అవార్డుతో సత్కరించారు. ఆమె శివ నాడార్ ఫౌండేషన్‌కు ట్రస్టీగా ఉంది. లీడర్‌షిప్‌తో పాటు విద్యా కార్యక్రమాల్లో 1.2 బిలియన్ల డాలర్లకు పైగా నిర్వహిస్తుంది. తక్కువ ఆదాయ కుటుంబాల నుంచి ప్రతిభావంతులైన పిల్లలను అభివృద్ధి చేసే ఉత్తరప్రదేశ్ నాయకత్వ సంస్థ విద్యాజ్ఞాన్ ద్వారా ఆమె సేవలు చేస్తుంది.

రోష్ని నాడార్ ది నేచర్ కన్జర్వెన్సీకు సంబంధించిన గ్లోబల్ బోర్డుతో పాటు, ఎంఐటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో డీన్స్ అడ్వైజరీ కౌన్సిల్‌లో సభ్యురాలిగా ఉంది. 2017 నుంచి ఆమె ఫోర్బ్స్ ప్రకటించే ప్రపంచంలోని టాప్ 100 మహిళల్లో ఒకరిగా ఉంటున్నారు. 2024లో రోష్ని నాడార్ ఫ్రాన్స్‌కు సంబంధించిన చెవాలియర్ డి లా లెజియన్ డి'హానర్‌ను అందుకుంది. ఈ సంవత్సరం హురున్ గ్లోబల్ రిచ్ జాబితాలో 561 మంది మహిళలు చోటు దక్కించుకున్నారు. వారిలో 224 మంది స్వయం సమృద్ధిగా ఎదిగిన వారు ఉన్నారు.

## అదిరిపోయిన హెూండా ఈవీ స్కూటర్..



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా భారతదేశంలోని ప్రజలు ఎక్కువగా ఈవీ స్కూటర్లను వినియోగించడాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. భారతీయ స్కూటర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న హెూండా ఇటీవల హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్‌ను లాంచ్ చేసింది.

హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ మార్కెట్ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంగా ఉంది. ఈ స్కూటర్‌ను ఇటీవల బెంగళూరులోని రద్దీగా ఉండే వీధుల్లో టెస్ట్ రైడ్ నిర్వహించారు. హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ స్థిర 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ ఎకో మోడ్‌లో 80 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుంది. హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ బ్యాటరీని 80 శాతం ఛార్జ్ చేయడానికి 4.5 గంటలు, పూర్తిగా ఛార్జ్ చేయడానికి 6.5 గంటలు పడుతుంది. అయితే ఈ స్కూటర్‌కు ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ అందుబాటులో లేదు. క్యూసీ-1 ఈవీ స్కూటర్ రెండు మోడ్‌లలో వస్తుంది. ఎకో, స్టాండర్డ్ మోడ్స్‌లో ఈ స్కూటర్‌పై దూసుకుపోవచ్చు క్యూసీ-1 ఎకో మోడ్‌లో 30 కిమీ గరిష్ట వేగంతో, స్టాండర్డ్‌లో 50 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోవచ్చు. వంద శాతం చార్జింగ్‌తో 49.1 కిలోమీటర్ల ప్రయాణించేసరికి 13 శాతాని చేరిందని రివ్యూవర్స్ చెబుతున్నారు.

హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ 1.8 కేడబ్ల్యూ బీఎల్‌డీసీ హబ్-మౌంట్ మోటారుతో పట్టణ రైడర్లను ఆకట్టుకునే విధంగా ఈ స్కూటర్‌ను డిజైన్ చేశారని రివ్యూవర్స్ పేర్కొంటున్నారు. ఈ స్కూటర్ మోటర్ ద్వారా సింపుల్‌గా గంటకు 40 నుంచి 50 కి మీ వేగంతో దూసుకుపోవచ్చని పేర్కొంటున్నారు. హెూండా క్యూసీ-1 ఈవీ స్కూటర్ సీటు ఎత్తు 769 ఎంఎంగా ఉంది.

# ముంబైకి వరుసగా రెండో ఓటమి..

గుజరాత్ ఘన విజయం

గుజరాత్ ఆటగాడు సాయి సుదర్శన్ అర్ధశతకం

**అహ్మదాబాద్:** ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌లో ఓడే పద్ధతిని కొన్నేళ్లుగా పాటిస్తూ వస్తున్న ముంబై ఇండియన్స్.. ఐపీఎల్ 2025లో వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడిపోయింది. శనివారం (మార్చి 29) గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై చిత్తుగా ఓడిపోయింది. గుజరాత్ నిర్దేశించిన 197 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా లాంటి స్టార్ బ్యాటర్లు ఉన్నా.. ఓడిపోయింది. మరోవైపు గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సాయి సుదర్శన్ మరోసారి ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్





టైటాన్స్ ఓపెనర్లు సత్తా చాటడంతో ఓ దశలో పవర్ ప్లే ముగిసే సరికి 66/0తో నిలిచింది. అయితే గిల్ (38) ఔట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన బట్లర్ (39) మరింత ధాటిగా ఆడాడు. సాయి సుదర్శన్.. 41 బంతుల్లో 63 రన్స్ స్కోరు చేశాడు. దీంతో గుజరాత్ టైటాన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 రన్స్ స్కోరు చేసింది. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్యా అత్యధికంగా రెండు వికెట్లు తీశాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, సత్యనారాయణ రాజు ఒక్కో వికెట్ పడగొట్టారు.

అనంతరం 197 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ బ్యాటర్లు గుజరాత్ బౌలర్ల ముందు తేలిపోయారు. రోహిత్ శర్మ (8) మరోసారి నిరాశపరిచాడు. ర్యాన్ రికల్టన్ (6) కూడా ఔట్ కావడంతో ముంబై 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. తిలక్ వర్మ (39), సూర్యకుమార్ యాదవ్ (48) నిలబడటంతో ముంబై పోటీలోకి వచ్చింది. కానీ స్వల్ప వ్యవధిలో వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది.

చివరకు ముంబై 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 160 పరుగులకు పరిమితమైంది. 36 పరుగుల తేడాతో ఓడిపోయింది. గుజరాత్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 2, ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు తీశారు. కగిసో రబాడ 1, సాయి కిషోర్ 1 వికెట్ పడగొట్టారు.

ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో ఖాతాను తెరిచింది. ముంబై మాత్రం వరుసగా రెండు మ్యాచ్‌లలో ఓడిపోయి అభిమానులకు మరోసారి నిరాశను మిగిల్చింది.

ఒకే మ్యాచ్‌లో 70 ఎక్స్‌ట్రాలు..

## వన్డే చరిత్రలో చెత్త రికార్డు..!



**నేపియర్:** క్రికెట్లో అత్యధిక స్కోర్లతో రికార్డులు నెలకొల్పే బ్యాటర్లు.. బంతితో మ్యాజిక్ చేసే బౌలర్లు చాలామందే. అయితే.. ఎక్స్‌ట్రాల రూపంలో రికార్డు కొల్లగొట్టే జట్లు కూడా ఉన్నాయంటే ఆశ్చర్యం వేయకమానదు. అది కూడా వన్డేల్లో. ఒకే మ్యాచ్‌లో ఏకంగా 70 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చాయి. అలాగనీ పసికూన జట్లు ఈ చెత్త రికార్డు నెలకొల్పలేదు. అగ్రశ్రేణి జట్లు అయిన పాకిస్థాన్, న్యూజిలాండ్.. భారీగా ఎక్స్ ట్రాలు సమర్పించుకున్నాయి.

నేపియర్ వేదికగా ఈమధ్యే జరిగిన తొలి వన్డేలో న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 344 పరుగులు కొట్టింది. ఆపై పాక్‌ను కివీస్ బౌలర్లు 271కే ఆలౌట్ చేశారు. ఈ మ్యాచ్‌లోనే 70 రన్స్ ఎక్స్‌ట్రాల రూపంలో ఇచ్చాయి. పాక్ జట్టు బైస్ రూపంలో 7, లెగ్ బైస్‌గా 13 పరుగులు రాగా.. బౌలర్లు 21 వైడ్స్‌తో పాటు రెండు నో బాల్స్ వేశారు. దాంతో, 43 అదనపు పరుగులు న్యూజిలాండ్‌కు దక్కాయి.

ఆ తర్వాత కివీస్ జట్టు సైతం పోటీపడి మరీ ఎక్స్‌ట్రాలు ఇచ్చింది. ఆ జట్టు బౌలర్లు 14 వైడ్స్ వేశారు. 5 లెగ్ బైస్, 8 బైస్ రూపంలో 27 పరుగులు పాక్‌కు లభించాయి.. ఒక వన్డే మ్యాచ్‌లో 70 అదనపు పరుగులు రావడం అనేది రెండో అత్యధికం. స్కాట్లాండ్, పాకిస్థాన్‌ల మధ్య 1999లో జరిగిన మ్యాచ్‌లో 96 ఎక్స్‌ట్రాలు రికార్డు అయ్యాయి. ఈ రికార్డు ఇప్పటికీ ఈ రెండు జట్ల పేరిటే ఉంది.

## ఐసీసీ టోర్నీలో 23 విజయాలు..

కెప్టెన్‌గా చాలా గర్వపడుతున్నా..!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో భారత జట్టు అజేయ శక్తిగా అవతరించింది. గత ఏడాది నుంచి వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఓటమన్నదే ఎరుగకుండా దూసుకుపోతోంది టీమిండియా. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న టోర్నమెంట్లలో భారత్ హవా కొనసాగిస్తున్నందకు కెప్టెన్‌గా చాలా గర్వపడుతున్నానని రోహిత్ శర్మ తెలిపాడు. అయితే.. వన్డేలు, టీ20ల్లో టీమిండియా జైత్రయాత్ర 2022 నుంచే మొదలైంది అంటున్నాడు హిట్‌మ్యాన్. తాజాగా రోహిత్ పే చర్చ వీడియోను ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్న చర్చ విత్ రోహిత్ శర్మ వీడియోలో భారత సారథి ఏం అన్నాడంటే..

'వైట్‌బాల్ క్రికెట్‌లో భారత జట్టు ప్రభంజనం 2022 నుంచే మొదలైంది. ఆ ఏడాది ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన పొట్టి ప్రపంచకప్‌లో సెమీ ఫైనల్లోనే ఇంటిబాట పట్టాం. ఆ పరాజయాన్ని సవాల్‌గా తీసుకున్న మేము.. జట్టులోని ప్రతి ఆటగాడికి తమ బాధ్యతలు ఏంటో స్పష్టంగా వివరించాం. మైదానంలో వాళ్ల నుంచి ఏం ఆశిస్తున్నామో కూడా చెప్పాం. అంతేకాదు భయం, ఒత్తిడి వంటివి లేకుండా స్వేచ్ఛగా ఆడాలని సూచించాం.

అయితే.. ఈ మధ్యలో ఒకటి రెండు సిరీస్‌ల్లో ఓడినంత మాత్రాన మేము కంగారు పడడం లేదు. మా ఆలోచన విధానం చెక్కు చెదరలేదు. ఐసీసీ టోర్నమెంట్లలో ఆడిని 24 మ్యాచుల్లో 23 గెలుపొందడం నిజంగా గొప్ప ఘనత. ఆ ఒక్క ఓటమి కూడా ఆలోచించదగ్గదే. టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా టైటల్ నెగ్గడంతో గాల్లో తేలిపోయాను. అంతేకాదు ఐసీసీ టైటిల్ గెలుపొందిన జట్టు సభ్యులను ప్రత్యేకంగా గౌరవించాలి' అని రోహిత్ వివరించాడు.

వరుసగా 8 విజయాలతో

సొంతగడ్డపై వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన టీమిండియా.. 2024లో పంజా విసిరింది. వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు వరుసగా 8 విజయాలతో విజేతగా అవతరించింది. ఇక 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ.. వరుగా 5 మ్యాచుల్లో గెలుపొందిన రోహిత్ సేన 17 ఏళ్ల తర్వాత ట్రోఫీని ఒడిసిపట్టింది. ఈ విక్టరీతో ధోనీ తర్వాత టీమిండియాకు అత్యధిక ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు.

# నేపాల్ కోచ్‌గా వరల్డ్ కప్ హీరో..

పసికూన రాత మారుస్తాడా..?

**నేపాల్:** నేపాల్ క్రికెట్ బోర్డు పురుషుల జట్టుకు కొత్త హెడ్‌కోచ్‌ను నియమించింది. సుదీర్ఘ అనుభవజ్ఞుడైన స్టువార్ట్ లాను ప్రధాన కోచ్‌గా ఎంపిక చేసింది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడైన స్టువార్ట్ త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ ఆసీస్ మాజీ ఆటగాడు రెండేళ్ల పాటు సేవలందించనున్నాడు. ఇంతకుముందు కోచ్‌గా పని చేసిన మాంటీ దేశాయ్ పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసింది. జూన్‌లో వరల్డ్ కప్ లీగ్ 2 మ్యాచ్‌లు ఉన్నాయి. దాంతో, కొత్త కోచ్ ఎంపిక అనివార్యమైంది.

ఈ క్రమంలోనే గతంలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గనిస్థాన్.. వంటి జట్లకు కోచ్‌గా పనిచేసిన స్టువార్ట్‌ను నేపాల్ క్రికెట్ పెద్దలు సంప్రదించారు. తర్జాతీయ క్రికెట్‌లో పసికూనగా ముద్ర పడిన తమ టీమ్ రాత మార్చేందుకు అతడిని ఏరికోరి మరీ కోచ్‌గా నియమించింది నేపాల్ బోర్డు.

ఆస్ట్రేలియా తరఫున 54 వన్డేలు, ఒకే ఒక టెస్టు ఆడిన స్టువార్ట్.. 1966 వరల్డ్ కప్ రన్నరప్ జట్టులో సభ్యుడు. వీడ్కోలు తర్వాత కోచ్‌గా అవతారమెత్తిన అతడు.. నిరుడు అమెరికా జట్టు టీ20 వరల్డ్ కప్‌లో సంచలన విజయాల్లో కీలక పాత్ర





పోషించాడు. అందుకే తమ జట్టును గాడీలో పెట్టేందుకు.. మళ్లీ విజయాల బాట పట్టించేందుకు ఈ ఆసీస్ మాజీనే సరైనోడు అని భావించింది నేపాల్ బోర్డు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని హెడ్‌కోచ్‌గా ప్రకటించింది.

### జూన్‌లో ముక్కోణపు సిరీస్

అంతర్జాతీయ స్థాయిలో పలు జట్లకు కోచ్‌గా సేవలందించిన అనుభవం స్టువార్ట్‌కు ఉంది. అతడి హయాంలోనే బంగ్లాదేశ్ అండర్-19 జట్టు 2022లో ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతేకాదు ఆస్ట్రేలియా జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గానే కొన్నాళ్లు కొనసాగాడు స్టువార్ట్. నేపాల్ జట్టు విషయానికొస్తే.. 2023లో ఆసియా కప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించింది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లోనూ ఆడింది. కానీ, మూడు మ్యాచుల్లో ఓటమితో నిరాశపరిచింది. వరల్డ్ కప్ లీగ్ 2లో భాగంగా ఈ ఏడాది జూన్‌లో స్కాంట్లాడ్, నెదర్లాండ్స్, నేపాల్ మధ్య ముక్కోణపు సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపాల్.. స్టువార్ట్ సలహాలు, సూచనలతో అదిరే ప్రదర్శన చేయాలనుకుంటుంది.

## నేడు ‘ఆదిత్య 369’ రీరిలీజ్ ఫంక్షన్

**టాకీస్:** నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం ‘ఆదిత్య 369’4 కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణతో సహా చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు




చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ “నందమూరి బాలకృష్ణ గారు రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన ‘ఆదిత్య 369’ చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాం. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ-రిలీజ్ చేస్తున్నాం” అని అన్నారు.

## ఎప్పుడు కాంట్రవర్సీలతో సినిమా హిట్ అవ్వదు: సల్మాన్‌ఖాన్



**టాకీస్:** బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రస్తుతం తన సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా మార్చి 30న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. ఒక ఇంటర్వ్యూలో భాగంగా.. ఈ సినిమా కాంట్రవర్సీ అవుతుందన్న ప్రశ్నకు సల్మాన్ సమాధానమిస్తూ.. తాను కాంట్రవర్సీలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. నా జీవితంలో చాలా కాంట్రవర్సీలను ఎదుర్కొన్నాను. ఇకపై ఎటువంటి వివాదం అవసరం లేదు. నా జీవితంలో ఇప్పటికే చాలా వివాదాలను చూశాను.




## తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా అమ్ముడు అందాలు మాత్రం అదుర్స్

టాకీస్: తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ ‘మాయోన్’ , రవి మోహన్ ‘అకిలన్’ చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.

## దర్శకుడి కోసం కష్టపడుతున్న హృతిక్‌రోషన్



**టాకీస్:** హృతిక్ రోషన్.. పేరుకి బాలీవుడ్ హీరో అయినా కూడా తెలుగులోనూ ఈయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. పైగా ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు కాబట్టి హృతిక్ సినిమాల గురించి మనోళ్లు కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే వార్ 2 తర్వాత క్రిష్ 4 చేయబోతున్నారు హృతిక్ రోషన్. దీనికి దర్శకుడెవరో కూడా తేలిపోయిందిప్పుడు. హృతిక్ కెరీర్‌లో ఎన్ని సినిమాలున్నా.. క్రిష్ ఫ్రాంచైజీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సిరీస్‌లో వచ్చిన కోయి మిల్ గయా, క్రిష్ 2, క్రిష్ 3 బ్లాక్‌బస్టర్ అయ్యాయి. అందుకే క్రిష్ 4 కోసం చాలా ఏళ్లుగా వేచి చూస్తున్నారు ఫ్యాన్స్. బడ్జెట్ కారణంగా హోల్డ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు కన్ఫర్మ్ అయింది. హృతిక్ రోషన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. 25 ఏళ్ళ కింద నిన్ను హీరోగా పరిచయం చేసిన నేను.. ఇప్పుడు దర్శకుడిగానూ పరిచయం చేస్తున్నానంటూ రాకేష్ రోషన్ ట్వీట్ చేసారు. ఆదిత్య చోప్రాతో కలిసి క్రిష్ 4 నిర్మిస్తున్నారీయన. త్వరలోనే ఈ సినిమా షూట్ షురూ కానుంది. మరి హీరోగా సక్సెస్ అయిన హృతిక్.. దర్శకుడిగానూ తన మార్క్ చూపిస్తారా లేదా అనేది చూడాలిక.




## వివాదంలో ‘ఎల్ 2 ఎంపురాన్’

### హిందీ వ్యతిరేక చిత్రంగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్

**టాకీస్:** స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ‘ఎల్ 2 ఎంపురాన్’ చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోద్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది. భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహోమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళ్తుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉ



ందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.

## శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ

టాకీస్: హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడి యాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యా రంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చిం ది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.